క్లుప్తంగా

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మంక్రైం: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి సూచించారు. బుధవారం ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యాన ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సభ్యులతో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు కచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈద్గా ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకెళ్లాలి



శిక్షణ ఇస్తున్న ఎంఈఓ వెంకట్

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయులు నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకెళ్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కామేపల్లి ఎంఈఓ వెంకట్ అన్నారు. బుధవారం నగరంలోని ఎన్నెస్పీ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డీవీ సత్యం, ఎం.రమేష్, నల్లమోతు శ్రీను, మురళీధర్‌రెడ్డి, జి.సత్యనారాయణ, బి.మున్నా, బి.సీతారామ్, టి.వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు సయ్యద్ షౌకత్ అలీ, ఎం.నారాయణ, జి.రవికుమార్, వై.విజయకుమార్, ఆషా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి



నూతన కమిటీతో డీపీఎం, ఏపీఎం తదితరులు

రఘునాథపాలెం: మండలంలోని మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి మండల సమాఖ్య బాధ్యతగా పని చేయాలని ఐకేపీ డీపీఎం హరికృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నాక ఆయన మాట్లాడారు. ఈనేపథ్యాన స్వేచ్ఛ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎం.ఉపేంద్రమ్మ, కార్యదర్శిగా ఎల్.చిట్టి, కోశాధికారిగా టి.శారద ఎన్నికయ్యారు. సభ్యులు, ఏపీఎం కే.వీ.సుబ్బారావు, సీసీలు జ్యోతి, భిక్షమయ్య, వెంకటేశ్వరావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'త్రివేణి'కి ర్యాంకులు

ఖమ్మం సహకారనగర్: టీఎస్ ఆర్‌జేసీ ఫలితాల్లో నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్ర చౌదరి తెలిపారు. బుధవారం పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు షాహిస్తా, దీప్తి, హమ్సిక, విష్ణు, మాన్విత‌లను ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి- త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల బాధ్యులు మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	24	పాలకూర	4
పచ్చిమిర్చి	30		20
కాకర	56	చుక్కకూర	3
బీర	50		20
దొండ	24	తోటకూర	4
పొట్లకాయ	40		20
చిక్కుడు	96	గోంగూర	4
గోరుచిక్కుడు	46		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	40		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	66		20
బీట్‌రూట్	30	-ఖమ్మం వ్యవసాయం	

శివారు శరవేగంగా..

17వ డివిజన్ రోడ్లకు మహర్దశ

- సత్యసాయినగర్, శ్రీనివాస్‌నగర్ అభివృద్ధికి నిధులు మంజూరు
- అంతర్గత రహదార్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు



సీసీ రోడ్డు వేయనున్న సత్యసాయినగర్ రోడ్డు నంబర్ 3లోని రహదారి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ శ్రీనివాసనగర్ శివారు ప్రాంత రోడ్లకు మహర్దశ కల్గింది. వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతున్న ఈ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నారు. శ్రీనివాస్‌నగర్‌లోని శివారు ప్రాంతాన్ని 17వ డివిజన్‌గా ఏర్పాటు చేసి శ్రీనివాస్‌నగర్‌లో సగభాగం, సత్యసాయినగర్, టీచర్స్ కాలనీ, బెస్తకాలనీలో కొంత భాగం, కాల్వకట్టల, చింతల గ్రౌండ్ తదితర ప్రాంతాలతో త్రీటౌన్‌గా ఏర్పడింది. ఈ డివిజన్‌లో నూతన గృహ, అపార్టుమెంట్ నిర్మాణాలు ఎక్కువగా సాగుతుండగా.. నగర పాలక సంస్థ గడిచిన నాలుగేళ్లలో రూ. 7కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు నిర్వహించింది. ఇటీవల కాలంలో చింతల గ్రౌండ్ వెనక, ప్రభుత్వ పాఠశాల మీదుగా కాల్వకట్ట వరకు, శ్రీనివాస్‌నగర్‌లో రూ. 17 లక్షలతో సీసీ రోడ్లు, టీచర్స్ కాలనీ, బెస్తకాలనీ తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లు నిర్మించారు. ప్రస్తుతం శివారు ప్రాంతాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

నిధుల మంజూరు..

డివిజన్‌లోని సత్యసాయినగర్ రోడ్ నంబర్ 3, శ్రీనివాస్‌నగర్ రోడ్ నంబర్ 7లను సీసీ రోడ్లుగా నిర్మించేందుకు నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుంచి రూ. 25 లక్షలు మంజూరయ్యాయి. ప్రధాన రహదారికి లింక్‌గా ఉన్న ఈ రెండు రోడ్ల నిర్మాణ పనులకు ఏర్పాట్లు జరుగుతుండగా.. ముమ్మందు అభివృద్ధికి సూచికగా ఈ ప్రాంతం నిలిచే అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు చేసిన శ్రీనివాస్‌నగర్

ప్రతిపాదనల మేరకు..

త్రీటౌన్‌లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీనివాస్‌నగర్ 17వ డివిజన్ శివారు ప్రాంతంలో అంతర్గత రహదార్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సత్యసాయినగర్ చర్చి రోడ్ నుంచి కాల్వకట్ట వరకు, సత్యసాయినగర్ మేయిన్ గేటు నుంచి కాల్వ కట్ట వరకు ఉస్మాన్ కిరాణం ప్రాంతం, శ్రీనివాస్‌నగర్‌లోని రోడ్ నంబర్ 6 వరకు సీసీ రోడ్లు, లావణ్య సిల్క్స్ దుకాణం నుంచి సత్యసాయినగర్, బెస్తకాలనీలకు డ్రెయిన్ల నిర్మాణాలకు ప్రాధాన్యతనివ్వాలని స్థానిక కార్పొరేటర్ అభ్యర్థన మేరకు నగర పాలక సంస్థ పనులను చేపట్టనుంది.

మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి



శ్రీనివాస్‌నగర్ శివారు ప్రాంతాల్లో రహదార్లు, డ్రయిన్ల నిర్మాణాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఈప్రాంతంలో నూతనంగా గృహాలు, అపార్టుమెంట్ల నిర్మాణాలు పెరుగుతూ నగర పాలక సంస్థకు నిధులు సమకూరుతున్నందున అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చవచ్చు. అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా కార్య రూపం దాల్చుతున్నాయి.

– ధనాల రాధ, కార్పొరేటర్, 17వ డివిజన్

వినయ విధేయ హనుమ!

- ఆంజనేయుడి పూజకు వేళాయె
- ఖమ్మం స్థాపనలో హనుమాన్ ప్రత్యేకం

నేడు హనుమాన్ జయంతి

ఖమ్మంగాంధీచౌక్: రామాయణంలో ఆంజనేయుడి పాత్ర గొప్పది. శ్రీరామునికి నమ్మిన బంటు అయిన ఆంజనేయుడిని పూజిస్తే కష్టాలు తొలిగిపోతాయని భక్తుల నమ్మిక. అందుకే ప్రతీ గ్రామంలో హనుమంతుడి ఆలయం లేదా విగ్రహమైనా ఉంటుంది. గ్రామ స్థాపనతో పాటు ఆయన విగ్రహ స్థాపనలు కూడా చేస్తుంటారు. కాగా, నేడు (గురువారం) స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకోనున్నారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సహస్రనామార్చానలు, హనుమాన్ చాలీసా పారాయణం తదితర పూజలు చేయనున్నారు.



గాంధీచౌక్‌లోని ఆంజనేయుని విగ్రహం

ఎనిమిది దిక్కుల్లో ఆలయాలు..

ఖమ్మం స్థాపనలో హనుమంతునికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ గ్రామం స్థాపనలో సంప్రదాయాల మేరకు అష్ట దిగ్బంధం చేశారట. ఈ అష్ట దిగ్బంధాన్ని హనుమాన్ మూర్తులతో చేశారని చెబుతారు. ఎనిమిది దిక్కులకు హనుమాన్ మూర్తులను ఏర్పాటు చేయటంతో ఆయా ప్రాంతాల్లో ఆంజనేయ స్వామి ఆలయాలు నెలకొల్పబడ్డాయి. కాల్వొడ్డు శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవాలయం, బోనకల్ రోడ్‌లో దాసాంజనేయ స్వామి ఆలయం, బుర్హాన్‌పురంలో ఆంజనేయ స్వామి ఆలయం, బీకే (బోగంకుంట) బజార్‌లో దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఆలయం, రిక్కాబజార్, గుట్టల బజార్, రాతి దర్వాజ ప్రాంతంలో, కమాన్ బజార్ మధ్యగేటు వద్ద ఆంజనేయ స్వామి వారి ఆలయాలు నెలకొల్పబడి ఖమ్మం నగరానికి రక్షణగా పూజలందుకుంటూ విరాజిల్లుతున్నాయి. గాంధీ చౌక్‌లో భారీ ఆంజనేయ విగ్రహం సుమారు 30 అడుగులకు పైగా ఉండే విగ్రహం ఆధ్యాత్మికతకు అద్దం పడుతుంది. ఈనేపథ్యాన గురువారం హనుమాన్ జయంతి వేడుకలకు భక్తులు సిద్ధమయ్యారు.

హనుమాన్ పూజ శుభప్రదం



హనుమంతుని పూజ ఎంతో గొప్పది. మానవుని సమస్యల నుంచి గట్టెక్కిస్తుంది. ఆత్మ స్థైర్యాన్ని కలిగిస్తుంది. హనుమాన్ జయంతి సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నాగవల్లి దళ అర్చనలకు ప్రాధాన్యం ఉంటుంది. భక్తులు వేకువ జామునే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకోవడం శ్రేయస్కరం.

– నరహరి అనంత పద్మనాభాచార్యులు, అర్చకుడు

దీక్షలు ఇలా..

భక్తులు పలువురు హనుమాన్ జయంతి సందర్భంగా ఉపవాసం ఉండి నేలపై నిద్రిస్తారు. కొందరు హనుమాన్ దీక్ష చేపట్టి 11 రోజులు, 21 రోజులు, 41 రోజులు నిష్ఠతో ఉపవాసాలు ఉంటారు. సీతారామ చంద్ర స్వామి నుంచి దీక్షలు చేపట్టిన వారు హనుమాన్ జయంతి సందర్భంగా ఆయా దీక్షలను విరమిస్తారు.

అభిషేక పూజలు..

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని కాల్వొడ్డు శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం.వీరస్వామి పాల్గొని పూజలు చేశారు. ఆలయ ఈఓ నర్సింహారావు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం 57వ డివిజన్‌లో కార్పొరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. శానిటేషన్, తాగునీరు, విద్యుత్ స్తంభాలు, సైడ్ కాలువలు, డ్రెయినేజీ, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వికలాంగుల కాలనీలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

'అమృత్ మిత్ర'లకు ఉపకరణాల పంపిణీ

ఖమ్మంఅర్బన్: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని 6వ డివిజన్‌లోని ఊర చెరువు ప్రాంగణంలో బుధవారం వాటర్ ఫర్ ఉమెన్ (ఎస్ఎస్‌జీ) కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా 34 సంఘాల మహిళలకు ఖానాపురం ఊర చెరువు, డంపింగ్ యార్డ్, ఫ్రీడమ్ పార్క్ వంటి ప్రాంతాల్లో మొక్కల సంరక్షణ బాధ్యతలు అప్పగించారు. దీంతో రెండేళ్ల పాటు మొక్కల సంరక్షణతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ఆయా సంఘ సభ్యులకు నోట్ పుస్తకం, చేతి సంచి, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి బెల్లం రాధిక, మెప్మా డీఎంసీ సుజాత, ఏఎంసీ సుజాత, నోడల్ అధికారి శ్రీకాంత్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాల సభ్యులతో మేయర్ నీరజ

ఆడపిల్లను అదృష్టంగా భావించండి

ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించాలని, వారే ఇంటికి మణిదీపమని అధికారులు పేర్కొన్నారు. మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను సన్మానించి, పండ్లు, స్వీట్లు, ప్రశంసాపత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



జీళ్లచెరువులో పాల్గొన్న అధికారులు

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువు గ్రామానికి చెందిన కాసాని సౌజన్య-కమల్‌కుమార్ దంపతులకు రెండో సంతానంగా ఆడబిడ్డ పుట్టగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, మండల ప్రత్యేకాధికారి జి. శ్రీలత, సీడీపీఓ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, సువర్చలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కామేపల్లి: మండలంలోని గోవింద్రాల గ్రామానికి చెందిన మాలోత్ నెహ్రూ-ఉష దంపతులను కామేపల్లి మండల స్థాయి అధికారులు సన్మానించారు. మండల ప్రత్యేకాధికారి మధుసూదన్‌రావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, కార్యదర్శి ప్రవీణ్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



గోవింద్రాలలో దంపతులను సన్మానిస్తున్న అధికారులు

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ గ్రామానికి చెందిన రాచమళ్ల శైలజ- మధు దంపతులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.పురంధర్ సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు విమల, విజయకుమారి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మంచుకొండలో సన్మానిస్తున్న పురంధర్

ఖమ్మంరూరల్: మండలంలోని గుదిమళ్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యాన మా ఇంటి మణిదీపం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్, ప్రత్యేక అధికారి జ్యోతి, సీడీపీఓ కమల ప్రియ, అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, రాణి, భాగ్యమ్మ, సహాయకులు మంగతాయి పాల్గొన్నారు.



తల్లిదండ్రులను సన్మానిస్తున్న జ్యోతి

నేలకొండపల్లి: మండలంలోని భైరవునిపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.యర్రయ్య, ఐసీడీఎస్ ఏసీడీపీ రత్నకుమారి, సూపర్‌వైజర్ పార్వతి, పంచాయతీ కార్యదర్శి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



భైరవునిపల్లిలో సన్మానిస్తున్న ఎంపీడీఓ యర్రయ్య

దాతల ఔదార్యం..

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కూసుమంచి: కూసుమంచి గ్రామానికి చెందిన నలగాటి అక్కమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు భూక్యా సురేష్‌నాయక్ 50 కిలోల బియ్యాన్ని బుధవారం వితరణ చేశారు. మృతురాలి భర్త ఆగయ్య దివ్యాంగుడు కావడంతో కొంత ఆర్థిక సాయాన్ని సైతం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ హఫీజుద్దీన్, మదాసు ఉపేందర్, బారి వీరభద్రం, బెల్లంకొండ వెంకన్న, కిరణ్, మీరాసాహెబ్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత



నిత్యావసరాలు అందిస్తున్న ఎస్ఐ, తదితరులు

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి గ్రామంలో చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యాన బుధవారం 11 మంది నిరుపేదలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలను మండల ఎస్ఐ కూచిపూడి జగదీష్ ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ సమక్షాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తోటివారికి సహాయపడాలని ఆకాంక్షించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ జి.చంద్రశేఖర్ మాట్లాడగా.. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఘంటా భీమయ్య, మాచర్ల కొండల్‌రావు, కనకం ఆది, సప్పిడి నాని, సింగర్ కొమ్ము రమేష్, కొండ సందీప్, గోపోజు సుధాకర్, హరిత, అరుణ, రాధిక, మాజీ సర్పంచ్ గంటా నిర్మల కృష్ణ, గుగ్గిళ్ల భూపతిరావు, గుగ్గిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు పశుగ్రాసం వితరణ

ఖమ్మం అర్బన్: నగరంలోని గొల్లగూడెంలో ఉన్న ఓం శ్రీ కృష్ణ గోశాలకు పలువురు దాతలు పశుగ్రాసాని వితరణ చేశారు. ఈనేపథ్యాన శ్రీ రామప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యాన అఖిల భారత అయ్యప్ప దీక్ష సహకార సమితి ద్వారా రెండు ట్రాక్టర్ల వరిగడ్డి, పగడల కిశోర్, విమ్మడిశెట్టి సంపత్ ఒక్కో డీసీఎం చొప్పున వరిగడ్డిని అందించినట్లు గోశాల బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప సమితి సభ్యులు, స్థానిక గోభక్తులు పాల్గొన్నారు.

కూసుమంచిలో భారీ వర్షం

కూసుమంచి: మండలంలో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురియగా దుక్కుల్లో నీళ్లు నిలిచి గ్రామాల్లో వరద పారింది. వర్షం రాకతో జనం ఉపశమనం పొందారు. ఇక కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.



పొలాల్లో చేరిన వర్షపు నీరు

వినతులు..

పార్కింగ్ చార్జీలు దుర్మార్గం



స్టేషన్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: అధిక టెండర్ల పేరుతో రైల్వే స్టేషన్‌లోని పార్కింగ్ చార్జీలు పెంచడం దుర్మార్గమని, పేదలను నిలువుదోపిడీ చేస్తున్న రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ ,పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భారత్ అధికారులను డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ, పీవైఎల్ ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యాన బుధవారం ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్ సుభాష్ చంద్రబోస్‌కు వినతి పత్రం అందజేశాక వారు మాట్లాడారు. స్టేషన్ పార్కింగ్‌లో టూ వీలర్ అయితే గంటకు రూ.10 చొప్పున, నాలుగు చక్రాల వాహనాలకు డబుల్ చార్జీ వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఒక ప్రయాణికుడు తన రైలు టిక్కెట్ కంటే ఎక్కువగా పార్కింగ్‌కే చెల్లిస్తున్నారని, ప్రభుత్వ విధానాల ఫలితంగానే కాంట్రాక్టర్ ఇలా నిలువుదోపిడీ చేస్తున్నారని, ఇకనైనా చార్జీలు తగ్గించకపోతే రైల్వే స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. వినతి అందించిన వారిలో జిల్లా నాయకులు యశ్వంత్, పేరాల వెంకటేష్, ప్రసాద్, ఈవెన్, రాము పాల్గొన్నారు.

బౌద్ధ ప్రదేశాలను వెలికితీయాలి..

నేలకొండపల్లి: బౌద్ధ ప్రదేశాలను వెలికితీయాలని ప్రముఖ బౌద్ధ గురువు సద్ధారక్కిత బుధవారం పురావస్తు శాఖ అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. తెలంగాణలో బౌద్ధ సంస్కృతి ఉందని తెలిపారు. ఇటీవల బౌద్ధక్షేత్రం సమీపానబౌద్ధ విగ్రహం లభించగా.. ఈ ప్రాంతం చరిత్రను ప్రజలకు తెలియజేసేలా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు షేక్ ఆసఫ్ అలీ, పత్తిపాటి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల ఈదయ్య, కట్టెకోల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీ ఘటనపై విచారణ జరిపించాలి..



మాజీ ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలో తిరంగా ర్యాలీలో జరిగిన ఘటనపై విచారణ జరిపి, కారకులపై తగు చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరుతూ బీజేపీ నేతలు బుధవారం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వాన మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై జరుగుతున్న సంబరాల్లో భాగంగా ఖమ్మంలో బీజేపీ లీగల్ అడ్వైజర్‌పై దాడి చేయడం దుర్మార్గమన్నారు. శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆయన సూచించారు. నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్‌ప్రతాప్, ఈవీ.రమేష్, నున్నా రవికుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ సేవలు చిరస్మరణీయం

దేశంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడంతో పాటు ఆర్థిక పథంలో నడిపించి కొత్త సంస్కరణలు తీసుకొచ్చిన దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కూసుమంచిలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంవన్‌టౌన్: కాల్వొడ్డులో..



కామేపల్లి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నేలకొండపల్లిలో..